శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు
వార్త



## వైభవంగా అశ్వవాహనోత్సవం

**సంగం జూన్ 7 ప్రభాతవార్త** సంగం మండలం అన్నారెడ్డిపాళెం గ్రామంలోని ఆత్మారామస్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా అశ్వవాహనోత్సవం అత్యంత వైభవంగా నిర్వహించారు.స్వామి వారిని గజమాలలతో అలంకరించారు. అశ్వవాహనం, అలకలతోపు కార్యక్రమాన్ని అర్చకులు ప్రత్యేకంగా నిర్వహించారు. గ్రామోత్సవంలో భక్తులు స్వామి వారిని దర్శించుకొని నైవేద్యాలు సమర్పించారు. ఈకార్యక్రమానికి ఉభయకర్తలుగా బండా బలరామిరెడ్డి, కీర్తిశేషులు బండానారాయణరెడ్డి, స్పెసిఫిక్ ఎంటోమెంట్, బండా గౌతమ్‌రెడ్డి, బండా మల్లికార్జునరెడ్డి, శిద్దారెడ్డి శైలజమ్మ వ్యవహారించారు. కార్యక్రమాలను బండా హరికిషోర్‌రెడ్డి పర్యవేక్షించారు.



## సచివాలయాలు తనిఖీ చేసిన ఆర్‌డిఒ



**ఉదయగిరి జూన్ 7 ప్రభాతవార్త** మండలకేంద్రమైన ఉదయగిరిలోని బిట్ -1,బిట్-3 సచివాలయాలను ఆత్మకూరు ఆర్‌డిఒ కరుణకుమారి బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతు సచివాలయ సిబ్బంది వాలింటరీలు ఉదయం 10 గంటల నుండి సాయింత్రం 5 గంటల వరకు ఖచ్చితంగా బయోమెట్రిక్ పాటిస్తు సచివాలయానికి హాజరుకావాలని సూచించారు.మండలం పరిధిలోని నేలటూరు నుండి కుర్రపల్లి వరకు హైవే రోడ్డు నిర్మాణంకోసం రైతుల నుండి సేకరించిన 8 ఏకరాల 88 సెంట్ల భూమిని పరిశీలించారు. భూములు కలిగిన 25 మంది రైతులకు ప్రభుత్వం దా ్వరా నష్టపరిహారాన్ని త్వరలోనే అందజేస్తామని తెలియజేశారు. అనంతరం స్దానిక తహసిల్దారు కార్యాలయంలో రైతులతో సమావేశమై వారి సమస్యలను తెలుసుకొని పలు సూచనలు సలహాలు చేశారు.ఈకార్యక్రమంలో స్దానిక తహసిల్దారు సానా శ్రీనివాసులురెడ్డి,విఆర్ఒలు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఆరోపణలు రుజువు చేయకపోతే ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయాలి



**కావలి, జూన్ 7 ప్రభాతవార్త** కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి తన పెయిడ్ ఆర్టిస్టుల ద్వారా తనపై చేస్తున్న ఆరోపణలు సత్తా వుంటే రుజువు చేయాలని, లేకుంటే ఎమ్మెల్యే పదవికి ఆయన రాజీనామా చేయాలని బిజెపి జిల్లా అధ్యక్షులు గుండ్లపల్లి భరత్‌కుమార్ యాదవ్ డిమాండ్ చేశారు. కావలి పట్టణ నమస్కార్ సమావేశ మందిరంలో బుధవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన తనదైనశైలిలో సవాళ్లు విసురుతూ అవినీతి ఆరోపణలు సంధిస్తూ ఎమ్మెల్యేపై రెచ్చిపోయి మాట్లాడారు. తనపై చేసిన నిందలు, ఆరోపణలు, విమర్శలు రుజువు చేస్తే బిజెపి జిల్లా అధ్యక్ష పదవికి రాజీనామా చేస్తానని భరత్ సవాల్ విసిరారు. ఈ నాలుగేళ్ళ పాలనలో అక్రమ గ్రావెల్, అక్రమ లేఅవుట్లు, దందాలు, ప్రశ్నిస్తే దాడులు, కేసులు పెడుతూ కోట్లలో అవినీతి సొమ్ము దోచుకున్నాడని తానే ఎమ్మెల్యేపై ఆరోపణలు చేయడం జరిగిందన్నారు. ప్రభుత్వ స్థలాలు కబ్జా చేసి అక్రమ లేఅవుట్లు వేసింది వాస్తవం కాదా అని ఆయన ప్రశ్నించారు. ఈ ఎమ్మెల్యే అవినీతి అక్రమాలపై బిజెపి ఆందోళనలు చేపట్టి చార్జ్‌షీట్ వేయడం జరిగిందన్నారు. గవర్నర్‌ను కలిసి ఫిర్యాదు చేయడం కూడా జరిగిందన్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డికి ఉత్తరం కూడా రాయడం జరిగిందన్నారు. ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి నివాసంలో, కార్యాలయంలో మున్సిపాల్టీకి చెందిన ఏడెనిమిది మంది వర్కర్లు పనిచేస్తున్న విషయం వాస్తవం కాదా అని ప్రశ్నించారు. మున్సిపాల్టీలో జీతాలు తీసుకుంటూ ఎమ్మెల్యే ఇంట్లో పనిచేయడం ఏమిటని ఆయన ప్రశ్నించారు. తనకు నెల్లూరులో ఇంద్రభవనం వుందని చెప్పడం విడ్డూరంగా వుందన్నారు. వుంటే చూపించాలని సవాల్ చేశారు. నిన్నటి దాకా కావలి వైసిపిలో షాడో ఎమ్మెల్యేగా పనిచేసి కోట్లాది రూపాయలు దోపిడీ చేసిన వ్యక్తిని సస్పెండ్ చేయడం కాదని, వాస్తవంగా ఈ ఎమ్మెల్యేనే పార్టీ నుండి సస్పెండ్ చేయాలని సియంను డిమాండ్ చేస్తున్నామన్నారు. తాను స్వతహాగా వ్యాపారస్తుడేనన్నారు. ఎమ్మెల్యే లాగా దోపిడీ చేసి దాచుకోవడం లేదన్నారు. ఎమ్మెల్యే తన బర్త్‌డే పేరుతో కొంతమంది వ్యక్తుల దగ్గర 40 లక్షల రూపాయలు వసూలు చేసింది వాస్తవమా కాదా అని చెప్పాలన్నారు. అవినీతి డబ్బుతో ఎమ్మెల్యే ప్రతాప్‌రెడ్డి జన్మదిన వేడుకలు చేశారని ఆయన ఆరోపించారు. ఈ కటౌట్లకు, ఆర్భాటాలకు పెట్టిన అవినీతి సొమ్ము పేద ప్రజలకు ఉపయోగించి వుంటే బాగుండేదన్నారు. జర్నలిస్టులకు పట్టాలు ఇచ్చేందుకు అందరికి ఆమోదమేనన్నారు. అయితే చట్టపరంగా ఇళ్ల పట్టాలు ఇస్తే సంతోషిస్తామన్నారు. ఈ సమావేశంలో బిజెపి పట్టణ అధ్యక్షులు కుట్టుబోయిన బ్రహ్మానందం, సి.వి.సి.సత్యం, ఉదయలక్ష్మి, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఎప్పటికీ సీఎం జగన్‌కు విధేయుడినే

### తొలి నుండి తుది వరకు వైసిపిలోనే

### డిప్యూటి మేయర్ రూప్‌కుమార్ యాదవ్






**నెల్లూరు కార్పొరేషన్,జూన్7,ప్రభాతవార్త** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భా వం నుంచి పార్టీ అధికారంలో ఉన్న,ప్రతిపక్షంలో ఉన్న పార్టీ అభివృద్ధి కోసం కృషి చేశారని,భవిష్యత్తులోనూ చేస్తానని నెల్లూరు నగర డిప్యూటీ మేయర్,వైఎస్ఆర్సిపి సీనియర్ నేత రూప్‌కుమార్ యాదవ్ స్పష్టం చేశారు.వైసిపి కార్యకర్తగా ప్రస్థానం ప్రారంభించి కార్పొరేటర్‌గా,విజయవంతమైన నాయకుడుగా ప్రయాణం సాగించారు.అబ్బాయి మాజీమంత్రి నెల్లూరు సిటీ ఎమ్మెల్యే అనిల్‌కుమార్ యాదవ్ గెలుపుకోసం శక్తి వంచన లేకుండా కృషి చేశారు.అనిల్‌కుమార్ యాదవ్‌కు వెన్నంటి ఉండి రెండుసార్లు నెల్లూరు సిటీ ఎమ్మెల్యేగా గెలుపొందడంలో ప్రధాన కీలకపాత్ర పోషించారు రూప్‌కుమార్ యాదవ్.నెల్లూరు నగరపాలక సంస్థ పరిపాలన విభాగంపై పూర్తిస్థాయిలో పట్టుఉన్న నేతగా రూప్‌కుమార్ యాదవ్‌కు మంచి పేరు ఉంది.పరిపాలన వ్యవస్థతోపాటు ఎన్నికల నిర్వహణ సమయంలో సైతంసమర్ధవంతమైన నేతగా గుర్తింపు పొందారు.కార్యకర్తల నుంచి కార్పొరేటర్ల వరకు సిబ్బంది నుంచి ఉన్నతస్థాయి అధికారుల వరకు అందరికీ శుభ ప్రాధాన్యత కల్పిస్తూ సమర్ధవంతంగా ఎన్నికలను ఎదుర్కొనే సత్తా ఉన్న లీడర్‌గా పేరుపొందారు.అబ్బాయి ఎమ్మెల్యే అనీల్ కుమార్ యాదవ్ మంత్రిగా నిర్వహిస్తున్న సమయంలో సిటీ నియోజకవర్గాన్ని తనదైన సైలిలో అభివృద్ధి పరచడంలో రూప్‌కుమార్ యాదవ్ ముందుండి నడిపించారు.

**అభిమానులకు,కార్యకర్తలకు నిత్యం అందుబాటులో.....** అబ్బాయి నెల్లూరు సిటీ ఎమ్మెల్యే అనిల్‌కుమార్ యాదవ్ రాష్ట్ర మంత్రిగా ప్రమాణం చేసి విధులు నిర్వహిస్తున్న సమయంలో స్థానికంగా కార్యకర్తలకు,అభిమానులకు అండగా రూప్‌కుమార్ యాదవ్ నిలిచారు.ఎమ్మెల్యే లేని లోటును భర్తీ చేశారు. అభివృద్ధి కార్యక్రమాలు చేపటడం,అభిమానులకు కార్యకర్తలకు అండగా ఉంటూ వారికి భరోసా ఇచ్చారు.ఎమ్మెల్యే అనిల్‌కుమార్ యాదవ్ వేరు,డిప్యూటీ మేయర్ రూప్‌కుమార్ యాదవ్ వేరు అనే సమస్య రాకుండా సిటీ నియోజకవర్గంలో వైఎస్ఆర్సిపి పార్టీని బలోపేతం చేశారు.తన చేతలతో,మాటలతో ఇటు అభిమానులు కార్యకర్తల్లోనే కాకుండా వైసిపి ముఖ్య నేతలలోనూ ప్రత్యేక స్థానాన్ని పొందగలిగారు. ఇటీవల జరిగిన కార్పొరేషన్ సర్వసభ్య సమావేశంలో మహిళా మేయర్,వైసిపి కార్పొరేటర్ల మధ్య జరిగిన వాగ్వాదాన్ని సర్ధిచెప్పే ప్రయత్నం చేశారు.సహజ స్వభావం కలిగిన రూప్‌కుమార్ యాదవ్ ఇటీవల కాలంలో పలు సందర్భాల్లో పూర్తిస్థాయి నాయకుడిగా ప్రవర్తించి అందరి దృష్టిని ఆకర్షించారు.జిల్లా వ్యాప్తంగానే కాకుండా సీఎం జగన్ దృష్టిలోనూ ప్రత్యేక స్థానాన్ని,గుర్తింపును పొందారు.ఇటీవల పార్టీ మారతారని జరుగుతున్న ప్రచారాలపై స్పందిస్తూ తాను ఎప్పటికీ వైసీపీలోనే కొనసాగుతానని తేల్చి చెప్పారు.నేడు జగనన్న భవన్ ప్రారంభించడానికి రెడీగా ఉన్నారు.భవిష్యత్తులోనూ తనకు అప్పగించిన బాధ్యతలను శక్తివంచన లేకుండా పూర్తి చేస్తానని తెలిపారు.

## పేకాట స్థావరంపై దాడి - అదుపులో 9మంది

**ఆత్మకూరు,జూన్7ప్రభాతవార్త:** ఆత్మకూరు పట్టణంలోని జెఆర్‌పేట గాజులవీధిలో పేకాట ఆడుతున్నారన్న సమాచారంతో ఎస్ఐ శివశంకర్‌రావ్ ఆధ్వర్యంలో ఎస్ఐ రాజేష్ , కానిస్టేబుల్స్ తో కలసి పేకాట స్థావరంపై దాడి నిర్వహించారు. ఈదాడిలో 9మంది పేకాట రాయుళ్ళను అదుపులోకి తీసుకున్నారు. వారి నుండి 4500 రూపాయల నగదును స్వాధీనం చేసుకున్నారు. 15రోజుల వ్యవధిలో ఇదే ప్రాంతంలో రెండవసారి పేకాటరాయుళ్ళు పట్టుబడడం విశేషం.

# మెరుగైన వైద్య సేవలందించాలి

**నెల్లూరు జూన్ 7, ప్రభాతవార్త-వైద్యం** ప్రతి రోజు జీజీహెచ్‌కి ఎంతోమంది వైద్యం కోసం వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలందించి వారి మన్ననలు గైకొనాలని కలెక్టర్ ఎం.హరినారాయణన్ పేర్కొన్నారు. బుధవారం నగరంలోని దర్గామిట్టలో ఉన్న సర్వజన ప్రభుత్వ పెద్దాసుపత్రిని కలెక్టర్ హరినారాయణన్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ప్రసూతి, చిన్నపిల్లల భవనాన్ని పరిశీలించారు. వైద్య నిమిత్తం అడ్మిట్ అయిన పిల్లల ఆరోగ్య పరిస్థితి, అందుతున్న వైద్య సదుపాయాలను గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిన్నపిల్లలకు అందచేస్తున్న వైద్య సేవలందించడంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారుఏ. వైద్య పరికరాలు, ల్యాబ్స్, ఆపరేషన్ థియేటర్స్ పరిస్థితి, వైద్యులు, వైద్య సిబ్బంది వివరాలను అడిగితెలుసుకున్నారు. ఆపరేషన్ థియటర్స్‌ను వినియోగంలోనికి



తీసుకురావడానికి చర్యలు చేపట్టాలని, అలాగే చెడిపోయిన, పరికిరాని వైద్య పరికరాలను ప్రొసీజర్స్ ప్రకారం వేలం వేయుటకు చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు. వైద్య పరీక్షలకు అవసరమైన వైద్య పరికరాలను కొనుగోలుకు చర్యలు తీసుకోవడంతోపాటు వైద్య పరీక్షలన్నీ ఒకే భవనంలో నిర్వహించేలా ఏర్పాటు చేపట్లాలని కలెక్టర్ తెలిపారు. వైద్య సేవలను అందించడంలో అలసత్వం వహించిన వైద్యులు, సిబ్బందిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జీజీహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ బి.సిద్ధానాయక్, ఇన్‌చార్జ్ డీఎంహెచ్‌ఓ జి.వెంకటప్రసాద్, పీడియాట్రిక్స్ ప్రొఫెసర్ జయచంద్రారెడ్డి, జీజీహెచ్ అభివృద్ధి కమిటీ సొసైటీ కమిటీ కోఆర్డినేటర్ కాకుటూరు.లక్ష్మీసునంద, వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

# పిహెచ్‌సికి స్థలాన్ని పరిశీలించిన జెసి

**అనంతసాగరం,జూన్7ప్రభాతవార్త:** మండలంలోని బొమ్మవరం పంచాయతీలో ప్రాథమిక ఆరోగ్యకేంద్రం నిర్మాణానికి బుధవారం జిల్లా జాయింట్ కలెక్టర్ కూర్మానాథ్ స్థలాన్ని పరిశీలించారు.

ఈసందర్భంగా ఇన్‌చార్జ్ తహసిల్దార్ టి.ప్రదీప్‌ను వివరాలను తెలుసుకున్నారు. అనంతరం ఆయన అనంతసాగరంలోని 1,2 సచివాలయాలను తనిఖీ చేశారు.

మండల కేంద్రమైన అనంతసాగరం లోని మినీ స్టేడియం ఏర్పాటుకు స్థలాన్ని పరిశీలన చేసి వివరాలను తెలుసుకున్నారు. ఈకార్యక్రమంలో ఎంపిడిఒ మధుసూధన్‌రావ్, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# జూలై 19 నుండి 29 వరకు కోటికుంకుమార్చన

**బుచ్చి జూన్ 7 ప్రభాతవార్త** పవిత్రపుణ్యక్షేత్రమైన జొన్నవాడలోని శ్రీమల్లికార్జునస్వామి కామాక్షితాయి సన్నిధిలో జులై 19నుండి 29 వరకు దాతలు సహకారంతో కోటి కుంకుమార్చన మహాయజ్ఞం కార్యక్రమం కోవూరు శాసనసభ్యులు నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి సహాయ సహకారాలతో నిర్వహించే విషయమై బుధవారం సాయింత్రం దేవస్దానం చైర్మన్ పుట్టా లక్ష్మీ సుబ్రమణ్యంనాయుడు అద్యక్షతన సహాయ కమీషనర్ మరియు కార్యనిర్వహణాధికారి డబ్బుగుంట వెంకటేశ్వర్లు పాలక మండలి సభ్యులు



తిరువాయిపాటినందకుమార్,గుమ్మా రఘురామయ్య, గుంటూరు కామేశ్వరీ, ఆలయ అర్చకులు వేదపండితులు ఇతర విభాగాలలోని సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఇటీవల కమీషనర్ దేవాదాయశాఖ ఇచ్చిన ఉత్తర్వులు మేరకు దేవస్దానం నందు పనిచేస్తున్న కందికట్టు కుష్వంత్ పెనుశిల లక్ష్మీ నరసింహస్వామి వారి దేవస్దానం పెంచలకోన క్షేత్రంనకు బదలీ అయిన సందర్భంగా వారి సేవలను గుర్తించి వారిని శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు.పాలక మండలి సభ్యులు, అర్చకులు,సిబ్బంది పాల్గొన్నారు.

# ఆదాని కృష్ణపట్నం పోర్టు ఆధ్వర్యంలో స్వచ్ఛభారత్

**ముత్తుకూరు,జూన్7,ప్రభాతవార్త** ఆదాని కృష్ణపట్నం పోర్డు ఆధ్వర్యంలో బుధవారం సాయంత్రం గోపాలపురంలోని సివిఆర్ కాంప్లెక్స్‌లో స్వచ్ఛభారత్ కార్యక్రమం నిర్వహించారు.పరిసరాలు పరిశుభ్రత కార్యక్రమంలో భాగంగా ఆదాని కృష్ణపట్నం పోర్డు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం చేపట్టడం జరిగిందని ఆదాని కృష్ణపట్నం పోర్డు అడ్మిన్ హెడ్ గజేశ్‌శర్మ తెలిపారు.పోర్టు ఉద్యోగులు కార్మికుల ఆధ్వర్యంలో స్వచ్ఛభారత్ కార్యక్రమంలో భాగంగా చెత్తను తొలగించడం జరిగిందన్నారు.పరిసరాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవడం వలన కాలుష్య నివారణతో పాటు వ్యాధులు సోకకుండా ఉండేందుకు స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో అడ్మిన్ ఎజిఎమ్ గంగాసతీష్,సెక్యూరిటీ డిజిఎం మనోహర్‌బాబు, వాటర్ డిపార్మెంట్ అసోసియేట్ మేనేజర్ శివ,పుచ్చలపల్లి శ్రీనివాసులు, అపర్ణ, రాజేష్‌యాదవ్,నాగేశ్వరరావు,పద్మావతి,గంగాధర్‌రెడ్డి,రామకృష్ణ,భాషా,తదితరులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ గుర్తింపు లేని కళాశాలలను రద్దుచేయాలంటూ ఆందోళన

**నెలూ ్లరు,జూన్6 ప్రభాతవార్త-విద్య** నగరంలో ప్రభుత్వ అనుమతులు లేకుండా అనధికారికంగా నిర్వహిస్తున్న కళాశాలలను అధికారులు తక్షణం పరిశీలించి రద్దు చేయ్యాలని డిమా ౦డ్ పిడిఎస్‌యూ ఆధ్వర్యంలో బుధవారం ఆయా కళాశాలల ఆందోళణ నిర్వహించారు. ఈసందర్భంగా పిడిఎస్‌యూ జిల్లా ఉపాద్యక్షులు ఎస్‌కె. షారూఖ మాట్లాడుతు జిల్లాలో తోపాటూ నగరంలో అనేక ప్రయివేట్ జూనియర్ కళాశాలలకు అనుమతులు లేవని ఆరోపించారు. కొన్ని కళాశాలల్లో ఒకే క్యాంపస్‌కి అనుమతులు ఉంటే ఆయా యాజమాన్యాలను అనుమతులు లేకుండా మరినికోన్ని క్యాంపస్‌లను నిర్వహిస్తున్నారన్నారు. ఐఐటి, జేఈఈ, నీట్, ల పేరుతో ప్రభుత్వ నిబంధలను పాటించకుండా లక్షల రూపాయల ఫీజులను వసూళ్ల చేస్తూ విద్యార్థుల తల్లిదండ్రులను పీల్చి పిప్పి చేస్తున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. అనుమతులు లేకుడా బోర్డులు పెట్టి అక్రమంగా అడ్మిషన్లు నిర్వహిస్తున్నా అధికారులు స్పందించక పోవటం దారుణమన్నారు.

వేసవిలో కూడా తరగతులు నిర్వహిస్తు విద్యారు ్ధల్లో మానసిక ఒత్తిడని పెంచుతున్నారన్నారు. వెంటన ఇంటర్‌బోర్డు అధికారులు స్పందించి నిభందలను వ్యతిరేఖంగా ఉన్న కళాశాలలపై చర్యలు తీసుకోవాలని లేకుండా జిల్లా వ్యాప్తంగా ఆందోళణలు చేపతామన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా కమిటి సభ్యులు విష్ణు, వసీం, రామోజీ, చరణ్, తదితరులు పాల్గొన్నారు.

# పిడూరు సచివాలయాన్ని పరిశీలించిన కలెక్టర్

**మనుబోలు, జూన్ 7, ప్రభాతవార్త:** మనుబోలు మండలంలో బుధవారం జిల్లా కలెక్టర్ ఎం.హరినారాయణ సుడిగాలి పర్యటనచేశారు. పైలెట్‌ప్రాజెక్టుకింద పిడూరు గ్రామసచివాలయాన్ని ఎంపికచేసి వివిదరకాల సర్టిఫికేట్లను గ్రామస్తులకు అందజేశారు. మనుబోలు ప్రాదమిక ఆరోగ్యకేంద్రాన్ని వెంకటపాళెం సచివాలయం రైతుబరోసకేంద్రం, బద్దివోలు హెల్త్‌క్లినిక్‌లను కలెక్టర్ పరిశీలించారు. అనంతరం మనుబోలు హైస్కూలులో జగనన్న విద్యాకానుక, మండలం స్టోరేజ్‌పాయింట్లను చూశారు. మడమనూరు నాడునేడు పనులను పరిశీలించి అంగన్‌వాడీ కేంద్రాన్ని కలెక్టర్ తనిఖీచేశారు. ఈసందర్భంగ ఆయన మాట్లాడుతు గ్రామ సచివాలయంలో అన్న రకాల ప్రభుత్వ సర్టిఫికేట్లను సేవావినతుల క్యాంపేన్ ప్రధానలక్ష్యమని కలెక్టర్



శ్రీఎం.హరినారాయణ తెలిపారు. ప్రభుత్వం పేదల వైద్యంకోసం ఇచ్చిన పరికరాలను సక్రమంగ వినియోగించి రోగులకు మెరుగైన వైద్యసేవలందించాలని వైద్యాదికారులను కోరారు. అలాగే సచివాలయ సిబ్బంది భాద్యతగ పనిచేయాలని సూచించారు. వాలంటీర్లు తప్పనిసరిగ బయోమెట్రిక్ హాజరు తప్పనిసరని చెప్పారు. రైతులకు అందుబాటులోవుండి సేవలందించాలని రైతుబరోస సిబ్బందిని కోరారు. అలాగే పాఠశాలలు పునఃప్రారంబమయ్యోనాటికి జగనన్న విద్యాకానుకల కిట్లను పంపిణీచేయాలని ఆదేశించారు. ఇదే సమయంలో మడనూరు హైస్కూలులో పదవతరగతిలో టాపర్లగానిలిచిన టి మనోజ, టి.జ్యోస్న, నాగవైష్ణవిలను కలెక్టర్ సత్కరించి అభినందించారు. కలెక్టర్ పర్యటనలో డి.ఆర్.డి.ఎ పి.డి సాంబశివారెడ్డి,ఐ.సి.డి.ఎస్ పి.డి సౌజన్య, డి.ఎం.అండ్ హెచ్.ఒ వెంకటప్రసాద్,డి.ఇ.ఒ గంగాభవాని,ఎ.పి.సి ఉషారాణి,ట్రైనీ కలెక్టర్ సంజనాసింహ, తహసిల్‌దార్ లక్ష్మీనారాయణ, మండల ప్రజాపరిషత్ ఉపాధ్యక్షులు తిక్కవరపు వెంకటరమణారెడ్డి,పిడూరు మాజీ సర్పంచ్ మన్నెమాల సాయిమోహన్‌రెడ్డి, ఎం.పి.డి.ఒ గండవరపు వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేద వృద్ధురాలి పూరిల్లు దగ్ధం



**బుచ్చి జూన్ 7 ప్రభాతవార్త** బుచ్చిరెడ్డిపాళెం నగర పంచాయితీ పరిధిలోని డివిఎస్ఆర్ హైస్కూల్ సమీపంలో కోనేటి విజయమ్మ అనే వృద్ధురాలు నివసించే పూరి గుడిసె ప్రమాదావశాత్తు అగ్ని ప్రమాదానికి గురై దగ్గమై పోయాయి. ప్రమాదం జరిగిన సమయంలో వృద్ధురాలు ఆమె ముగ్గురు మనవళ్ళు ఇంటి బయట నిద్రించడం వల్ల ప్రాణ నష్టం జరగలేదు.విషయం తెలుసుకున్న వెంటనే 16 వ వార్డు కౌన్సిలర్ బిట్రగుంట ప్రమీలమ్మ సంఘటనా స్థలానికి చేరుకొని బాధితులకు ధైర్యం చెప్పారు. ప్రభుత్వ పరంగా రావలసిన సహాయాన్ని వెంటనే అందే విధంగా కృషి చేస్తామని హామి ఇచ్చారు.ఈవిషయాన్ని రెవిన్యూ అధికారులకు తెలియజేసినట్లు ఆమె తెలిపారు.

## చట్టసభల్లో బిసిలకు రాజకీయ రిజర్వేషన్ కల్పించాలి




**కావలి, జూన్ 7 ప్రభాతవార్త** చట్టసభల్లో బిసిలకు రాజకీయ రిజర్వేషన్ కల్పించేలా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలు చేపట్టాలని బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కేశన శంకర్‌రావు, రాష్ట్ర యువత అధ్యక్షులు కుమ్మరి క్రాంతికుమార్‌లు డిమాండ్ చేశారు. కావలి పట్టణం రైల్వే రోడ్డు జర్నలిస్ట్ క్లబ్‌లో బుధవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు. యుద్ధప్రాతిపదికన బిసి కులగణన చేపట్టాలని తదితర తీర్మానాలతో ఆగస్టు 7వ తేదిన తిరుపతి నగరంలో జాతీయ ఓబిసి మహాసభను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. దేశంలోనే అనేక రాష్ట్రాలలో బిసిల సమస్యల పట్ల ఎబిసి వర్గీకరణ, కులగణన చేపట్టాలని అనేక మహాసభలు నిర్వహించామన్నారు. బిసిలకు రాజకీయ రిజర్వేషన్లు కల్పించాలని, బిసిల సమస్యల్ని పరిష్కరించాలని ఢిల్లీలోని జంతర్ మంతర్ దగ్గర ధర్నాలు కూడా చేపట్టడం జరిగిందన్నారు. ఈ దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ బిసి అయినప్పటికీ బిసిలకు ఒరిగిందేమి లేదన్నారు. అనేక పార్టీలు బిసిలను ఓట్ బ్యాంక్‌గా వాడుకుంటుందే తప్ప వారి అభ్యున్నతికి చేసిందేమి లేదని దుయ్యబట్టారు. కులగణన చేపడితే బిసిలు తమ హక్కుల కోసం పోరాటాలు చేస్తారన్న భయంలో తొక్కిపెట్టారన్నారు. బిసి కార్పొరేషన్లు పెట్టి నిధులు, విధులు లేకుండా సియం జగన్మోహన్‌రెడ్డి బిసిలకు అన్యాయం చేశారన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో రానున్న ఎన్నికల్లో బిసిల జనాభా దామేషా ప్రకారం 75 సీట్లు కేటాయించాలని డిమాండ్ చేశారు. తిరుపతిలో నిర్వహిస్తున్న ఓబిసి జాతీయ మహాసభకు రాష్ట్ర వ్యాప్తంగా బిసిలు తరలివచ్చి తమ సత్తాని చాటిచెప్పాలని పిలుపునిచ్చారు.ఈ జాతీయ మహాసభకు అన్ని రాష్ట్రాల్లోని బిసి ప్రతినిధులు, బిసి సంఘాల అధ్యక్షులు తరలివచ్చి పాల్గొంటున్నారన్నారు. అంతేకాకుండా రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డితో పాటు తమిళనాడు ముఖ్యమంత్రి స్టాలిన్‌ను కూడా ఆహ్వానించామన్నారు. ఈ సమావేశంలో బిసి సంక్షేమ సంఘం ఉపాధ్యక్షులు గుర్రం ద్వారకా శ్రీను, జిల్లా అధ్యక్షులు పలమాల శ్రీహరి, యూత్ ప్రెసిడెంట్ కిరణ్‌కుమార్, కావలి పట్టణ అధ్యక్షులు ఉప్పాల లక్ష్మిప్రసాద్, గౌడ్ సంఘం అధ్యక్షులు మోర్ల సురేష్‌బాబు తదితరులు పాల్గొని మాట్లాడారు.

## కాకర్ల చారిటబుల్ ట్రస్టు పెళ్లి కానుక



**సీతారామపురం జూన్ 7 ప్రభాతవార్త** సీతారామపురంలోని ఎస్‌సి కాలనీలో కాశిపోగు ఓబులేశు,సరోజమ్మ కుమార్తె ప్రమీలారాణి పెండ్లి ఆహ్వానం కాకర్ల చారిటబుల్ ట్రస్టు అధినేత సురేష్‌కు తెలియపరచగా వెంటనే స్పందించి సీతారామపురం మండల ం ట్రస్టు సభ్యుల ద్వారా సర్పంచ్ బాగ్యమ్మ చేతుల మీదుగా పెండ్లికానుక పదివేల రూపాయాలు అందించారు. ఈ సందర్భంగా ఓబులేసు,సరోజనమ్మ కాకర్ల సురేష్‌కి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ట్రస్టు మండల కో ఆర్డినేటర్ సుమన్, ట్రస్టు సభ్యులు తిరుపతయ్య,బుజ్జి, కరుణకుమార్,కన్నా, గ్రామస్తులు పాల్గొన్నారు.

## టిడ్కో గృహాల లబ్దిదారులకు రిజిస్ట్రేషన్ పత్రాలు అందజేసిన 'అమరా'



**కావలి, జూన్ 7 ప్రభాతవార్త** కావలి పట్టణ 33వ వార్డుకు చెందిన టిడ్కో గృహాల లబ్దిదారులకు ఈ వార్డు ఇన్‌చార్జ్, వైసిపి నేత అమరా వేదగిరి సుబ్బరాయుడు గుప్తా ఒరిజనల్ రిజిస్ట్రేషన్ పత్రాలను బుధవారం అందజేశారు. ఈ సందర్భంగా అమరా మాట్లాడారు. కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి ఆదేశాల మేరకు కావలి మున్సిపాల్టీ పరిధిలోని మద్దూరుపాడు టిడ్కో గృహాల లబ్దిదారులకు ఆ గృహాలకు సంబంధించిన ఒరిజినల్ రిజిస్ట్రేషన్ పత్రాలను అందజేయడం జరిగిందన్నారు. లబ్దిదారులు ఈ పత్రాలను అందుకొని అమరాకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వాలంటీర్లు ఆనాల కవిత, కాసుల విజయ, గృహ సారథులు సోమిశెట్టి శ్రీదేవి, ఆనాల బ్రహ్మేశ్వరరావు, లబ్దిదారులు పాల్గొన్నారు.

## విద్యుత్ సమస్యను పరిష్కరించాలని వినతి



**వింజమూరు,జూన్7ప్రభాతవార్త:** వింజమూరు పంచాయతీ పరిధిలోని గంగమిట్ట ప్రాంతంలో గత నెలరోజులుగా నెలకొన్న విద్యుత్ సమస్యను పరిష్కరించాలని బుధవారం మాజీ ఎంపిటిసి సభ్యులు తాటి చెట్ల కాలేషా ఆధ్వర్యంలో 100మంది మహిళలతో ట్రాన్స్‌కో కార్యాలయానికి వెళ్ళి వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా కాలేషా మాట్లాడుతూ గంటమిట్ట ప్రాంతంలో వేళాపాళా లేని విద్యుత్ కోతలతో అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నా మన్నారు. రాత్రివేళల్లో అధికంగా విద్యుత్‌కోత ఉండడంతో ఈప్రాంతవాసులు దోమలతో ఇబ్బందులు పడుతున్నారన్నారు. కావున ట్రాన్స్‌కో అధికారులు స్పందించి ఈసమస్యను పరిష్కరించాలని వారు కోరారు.

## స్పందన అర్జీలపై నిర్లక్ష్యం తగదు



**కోవూరు జూన్ 8 ప్రభాతవార్త** గ్రామ సచివాలయానికి వచ్చే స్పందన అర్జీలపై నిర్లక్ష్యం చూపకుండా వాటిని పరిష్కరించేలా ఉద్యోగస్తులు ప్రత్యేక దృష్టి పెట్టాలని కోవూరు తహసిల్దారు ఎం.పద్మజా అన్నారు. కోవూరులోని గ్రామ సచివాలయం -1ని బుధవారం ఆమె ఆఖస్మికంగా పరిశీలించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతు స్పందనలో వచ్చిన అర్జీలను ఒక ప్రత్యేక రిజిష్టర్‌లో నమోదు చేయడమే కాకుండా ఎప్పటికప్పుడు ఆన్‌లైన్‌లో నమోదు చేసేలా చూడాలన్నారు.ప్రభుత్వం నిర్దేశించిన వేళలలో తప్పక పాటించాలని అన్నారు. విధుల పట్ల నిర్లక్ష్యం చూపితే శాఖపరంగా చర్యలు తప్పవని అన్నారు.ఈ సందర్భంగా ఉద్యోగస్తులకు ఆమె పలు సూచనలు చేశారు.ఈకార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి శివకుమార్, గ్రామ రెవిన్యూ అధికారి ప్రసాద్‌నాయుడు తదితరులున్నారు.

## గిరిజనులకు బర్త్ సర్టిఫికేట్లు పంపిణీ



**కోవూరు జూన్ 7 ప్రభాతవార్త** కోవూరు మండలంలోని గిరిజనకాలనీలో బర్త్ సర్టిపేకేట్లు లేని కుటుంబాలను గుర్తించి వారందరికి ఐసిడిఎస్,గ్రామ సచివాలయ సంయుక్త ఆద్వర్యంలో బర్త్ సర్టిపేకట్లు వారికి అందజేసే కార్యక్రమాన్ని కోవూరు ఎంపిడిఒ శ్రీహరి స్దానిక గిరిజన కాలనీలో అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు ప్రతి వాలంటరీ వారివారి 50 కుటుంబాల పరిదిలో ఇంకా ఎవ్వరికైన బర్త్ సర్టిఫికేట్ లేని పక్షంలో అటువంటి వారిని గుర్తించి ఆ వివరాలు గ్రామ సచివాలయాలలో అందజేయాలని అన్నా రు. ఐసిడిఎస్ సూపర్‌వైజర్ రాదిక, మహిళా పోలీసులు వాలింటర్లు గ్రామ సచివాలయ సిబ్బందిఉన్నారు.

## నూతన సాంకేతిక పద్దతులపై అవగాహన పెంచుకోవాలి




**కోవూరు జూన్ 7 ప్రభాతవార్త** రైతులు వ్యవసాయ రంగంలో వస్తున్న నూతన మార్పులపై వారిలో మరింత అవగాహన పెంచేలా వ్యవసాయాధికారులు,విఏఎలు ప్రత్యేక దృష్టి పెట్టాలని రాష్ట్ర వ్యవసహాయ సలహామండలి అద్యక్షులు నిరంజన్‌బాబురెడ్డి తెలిపారు.కోవూరులోని మండల పరిషత్ సమావేశ మందిరంలో కోవూరు వ్యవసాయశాఖ సబ్‌డివిజన్ పరిదిలోని 5 మండలాలకు సంబందించిన విఏఏలకు ఆదర్శ రైతులకు ఇఫ్కోద్వారా నూతనంగా ప్రవేశపెట్టిన నానోడిఏపిపై అవగాహన నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి వ్యవసాయ రంగంలో విప్లవాత్మకమైన మార్పులకు శ్రీకారం చుట్టారని అన్నారు. గ్రామస్దాయిలో ఆర్‌బికెలు ఏర్పాటు చేసి రైతు ముగింటికే సేవలు అందించేలా చర్యలు తీసుకున్నారని అన్నారు. వైసిపి వ్యవసాయ యాంత్రికకరణ పథకం కింద సబ్సిడితో ట్రాక్ట్రర్లు,వ్యవసాయ పనిముట్లు అందజేయడం జరిగిందని అన్నారు.రైతులు కూడా వ్యవసాయ శాఖ సలహాలు సూచనలు పాటించి సాగు ఖర్చులు తగ్గించి దిగుబడి పెంచుకునేలా తగు చొరవ చూసుకోవాలని అన్నారు. ఇఫ్కోనూతనంగా ప్రవేశపెట్టిన నానోడిఏపిని రైతులు పూర్తి స్దాయిలో సద్వినియోగం చేసుకొని దీనిపై ఏమైనా అనుమానులుంటే నివృత్తి చేసుకోవాలని అన్నారు.ఈకార్యక్రమంలో జిల్లా వ్యవసాయాధికారి సుధాకర్‌రాజు, ఇఫ్కో మేనేజర్ లక్ష్మీనారాయణ,కెవికె శాస్త్రవేత్త డాక్టర్ విజయ్‌కుమార్‌నాయక్, సహాయ వ్యవసాయ సంచాలకులు సుజాత, మార్కెటింగ్ డిఎం పవన్‌కుమార్‌లు పలు సూచనలు చేశారు.ఈ అవగాహన సదస్సులో 5 మండలాల వ్యవసాయాధికారులు,విఏఎలు రైతులున్నారు.

## ఒంటరి మహిళకు నిత్యావసర వస్తువులు పంపిణీ




**కావలి, జూన్ 7 ప్రభాతవార్త** కావలి పట్టణం 3వ వార్డులో నివసిస్తున్న ఒంటరి, చెవిటి వృద్ధ మహిళ వరలక్షమ్మకు శ్రీ సాయి ఛారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పది వేల రూపాయలు విలువ చేసే నిత్యావసర వస్తువులు బుధవారం అందజేశారు. ఆరు నెలలకు సరిపడా బియ్యం, అన్ని రకాల పప్పులు, నూనెలు అందజేశారు. ఈ కార్యక్రమంలో 3వ వార్డు టిడిపి ఇన్‌చార్జ్ సన్నిబోయిన నారాయణ ముఖ్యఅతిధిగా పాల్గొని సరుకులు అందజేసి మాట్లాడారు. ఎక్కడో అమెరికాలో వుంటూ కూడా ఇండియాలో వున్న పేద వారికి సహాయం చేయడం ఎంతో ఆనందంగా, గర్వంగా వుందన్నారు. ఈ సంస్థ చేస్తున్న కార్యక్రమాలు అందరు ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ సాయి ఛారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షురాలు మాధవి, మాజీ కౌన్సిలర్ సన్నిబోయిన రమణమ్మలు మాట్లాడుతూ శ్రీ సాయి ఛారిటబుల్ ట్రస్ట్‌కు సహకారం అందించిన సహృదయ ఫౌండేషన్ (యుఎస్ఎ) చైర్మన్ బిందు, సంస్థ సభ్యులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వాలంటీర్లు పాల్గొన్నారు.

## ఉపాధి పనులు పరిశీలన



**వరికుంటపాడు,జూన్7,ప్రభాతవార్త:** మండలంలోని టి కొండారెడ్డిపల్లి గ్రామంలో జరుగుతున్న ఉపాదిహామి పనులను ఇన్‌చార్జ్ ఎ.పి.ఒ హజరత్‌నాయక్ బుధవారం పరిశీలించారు.ఆయన కూలీలతో మాట్లాడుతు కొలతల ప్రకారం పనిచేస్తే రోజువారి వేతనం 272రూపాయలు అందుతుందని కాబట్టి కూలీలు కొలతల ప్రకారం పనిచేయాలని సూచించారు.ప్రతివక్కరికి పనికల్పించడం జరుగుతుందని తెలిపారు.ఈకార్యక్రమంలో మేట్లు తదితరులు పాల్గొన్నారు.

## వై.ఎస్ విగ్రహం ద్వంసం
## పోలీసులకు ఫిర్యాదుచేసిన వై.సి.పినేతలు



**వరికుంటపాడు,జూన్7,ప్రభాతవార్త:** మండలంలోని మహ్మదాపురం గ్రామపంచాయతీలో గొల్లపల్ల ఎస్.టి.కాలనీ సమీపంలోవున్న మాజీ ముఖ్యమంత్రి వై.ఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహాన్ని గుర్తుతెలియని వ్యక్తులు ద్వసంచేసిన సంఘటన బుదవారం ఆలస్యంగ వెలుగులోకి వచ్చింది.స్తానిక వై.సి.పినేతలు తెలిపిన వివరాలమేరకు గ్రామానికి దగ్గరలో వున్నటువంటి వై.ఎస్.ఆర్ విగ్రహాన్ని కొంతమంది వ్యక్తులు రాజకీయకక్షలతోనే ద్వంసంచేశారని ముగ్గురు అనుమానిత వ్యక్తులపై స్తానిక పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశామన్నారు. ద్వంసం చేసినవ్యక్తులపై కఠినచర్యలు తీసుకోవాలని వారుడిమాండ్ చేసు‌న్నారు.

**పోలీసుల అదుపులో వ్యక్తులు...** వై.ఎస్.ఆర్ విగ్రహాన్ని ద్వంసం చేసిన ఘటనలో వై.సి.పినేతలు అనుమానం వ్యక్తంచేసిన వ్యక్తులను అదుపులోకి తీసుకొని పోలీసులు విచారిస్తున్నారు.దుత్తలూరు ఎస్.ఐ ప్రభాకర్ ఘటనాస్తలాన్ని పరిశీలించి విగ్రహాన్ని సరిచేయించారు.







పగలంతా భానుడి ఉగ్రరూపంతో ఉక్కిరిబిక్కిరి. వడగాల్పులు.. వేసవితాపం.. సూర్యుడు తన ప్రతాపం తో ప్రజలను ఉక్కిరిబిక్కిరి చేస్తుండగా.. సాయం సంధ్యవేళ ఉగ్రరూపం నుంచి శాంతించి సూర్యాస్తమయంలోనూ అగ్నివలె ఎరట్రి వలయంతో అస్తమిస్తున్న దృశ్యాలను ప్రభాతవార్త క్లిక్‌మనిపించింది.

ఫోటోలు: నందా మాల్యాద్రి





## బాధ్యతగా పనిచేసి ప్రజల మన్ననలు పొందాలి



**బుచ్చి జూన్ 7 ప్రభాతవార్త** బుచ్చినగర పంచాయితీ పరిధిలో ఉన్న సచివాలయాన్ని జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మున్సిఫల్ కమీషనర్ చంద్రశేఖర్‌రెడ్డి ఆఖస్మికంగా తనీఖి చేశారు. సచివాలయంలో సిబ్బంది హాజరు పట్టిక, ఉదో ్యగుల మూవ్‌మెంట్ రిజిష్టర్ సంక్షేమపథకాల క్యాలెండర్,ఎస్ఎల్ఎ గడువులోగా ప్రజా సమస్యల పరిష్కార చర్యల నివేదిక,ప్రభుత్వ పథకాల పోస్టర్‌లు తదితర వాటిని కమీషనర్ పరిశీలించారు. ప్రతి రోజు ఉదయం 10 గంటలకు సాయింత్రం 5 గంటలకు సచివాలయ సిబ్బందితో వాలింటరీల బయొమెట్రిక్ హాజరు వేయించుకోవాలిని సూచించారు. స్దానికంగానే సిబ్బంది నివాలసం ఉండాలని, జగనన్న చెబుతాం ( స్పందన) సిఎంవో కాల్‌సెంటర్,ఏఎంఎస్ నగర పారిశుద్యం,మౌళిక సదుపాయాల కల్పన వంటి అర్జీలకు సత్వరమే పరిష్కరింపచేయాలని కమీషనర్ సచివాలయ సిబ్బందికి సూచించారు.ఈకార్యక్రమంలో సచివాలయ సిబ్బంది ఉన్నారు.

## వైద్యశిబిరం విజయవంతం



**కోవూరు జూన్ 8 ప్రభావార్త** కోవూరు శాసనసభ్యులు నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం చేపట్టి 75 వేల గడపలు పూర్తి అయిన సందర్బంగా కోవూరులో వైసిపి పార్టీ ఆద్వర్యంలో నారాయణ హాస్పటల్ సహాకారంతో మెగా వైద్యశిబిరం నిర్వహించారు.ఈ సందర్బంగా కోవూరు మండల వైసిపి ప్రచార అద్యక్షులు అత్తిపల్లి అనుప్‌రెడ్డి మాట్లాడుతు కోవూరు ఎమ్మెలే ్య నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి ఎండవానలు లెక్క చేయకుండా చేపట్టిన గడగడపకు మనప్రభుత్వం 75 వేల గడప పూర్తి అయిన సందర్బంగా ఈ వైద్యశిబిరం ఏర్పాటు చేయడం జరిగిందిన అన్నారు.రానున్న ఎన్నికలలో కూడా మరలా ఆయన కోవూరు ఎమ్మెల్యేగా విజయడంకా మోగించడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు.ఈ వైద్యశిబిరంలో డాక్టర్ ఆర్ భారతీ,డాక్టర్ వి సాయిస్నేహిత,డాక్టర్ శ్వేత ఎంతో ఓపికగా పరిక్షించి వారికి అవసరమైన సలహాలు సూచనలు ఇవ్వడమే కాకుండా మందులు కూడా ఇవ్వడం జరిగిందని అన్నారు.గ్రామ సర్పంచ్ వై .విజయ మాట్లాడుతు ఈ వైద్యశిబిరాన్ని విజయవంతం చేసిన గ్రామ ప్రజలకు ధన్యవాదాలు తెలియజేస్తున్నామని అన్నారు.

## చిన్నారుల కుటుంబ సభ్యులకు కాకాణి పూజిత ఆర్థిక సహాయం



**వెంకటాచలం జూన్ 7 ప్రభాతవార్త** రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి కాకాణి గోవర్దన్‌రెడ్డి కుమార్తె పూజిత చింతలపాళెంలోని కనుపూరు కాలువలో ఇటీవ మృతి చెందిన లతీష,అక్షిత కుటుంబ సభ్యులను బుదవారం పరామర్శించారు. చింతలపాళెం గ్రామానికి వెళ్లీ చిన్నార్లు కుటుంబ సభ్యులను పరామర్శించి ఒక్కరికి 50 వేలు రూ,చోప్పున రెండు కుటుంబాలకు లక్ష రూపాయలు ఆర్ధిక సహాయం అందజేశారు.చిన్నార్లు మృతి చెందడంతో చాల భాదకరమని కుటుంబ సభ్యులకు భగవంతుడు మనోదైర్యం కల్పించాలన్నారు.గృహాలు కూడ మంజూరు చేయించి ఇళ్ల పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు.అమె వెంట జిల్లా వైసిపి అదికార ప్రతినిది మందల వెంకటశేషయ్య,కసుమూరు సర్పంచ్ శివ కూమర్,నరసయ్య తదితరులు పాల్గోన్నారు.

## జాబ్‌కార్డ్‌లు కేటాయించి పనులు వేగవంతం చేయాలి




**ఆత్మకూరు,జూన్7ప్రభాతవార్త:** ఆత్మకూరు మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిడిఒ పి.ఐజాక్‌ప్రవీణ్ ఆధ్వర్యంలో ఎంజిఎన్‌ఆర్‌ఇజిఎస్ సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ జాబ్‌కార్డులు లేని కూలీలకు జాబ్‌కార్డులు కేటాయించి పనులు వేగవంతం చేయాలన్నారు. మండలంలోని అన్ని గ్రామాల్లో ఉపాదిహామీపనులు చేపట్టాలని, ప్రతి కూలీకి 272రూపాయలు కూలీ వచ్చేలా చూడాలన్నారు. ఈకార్యక్రమంలో ఉపాది సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలి



**మర్రిపాడు,జూన్7ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం రెవెన్యూపరమైన సమస్యలను సత్వరమే పరిష్కరించాలనే ఉద్దేశంతో పంచాయతీల వారీగా రెవెన్యూ సదస్సులను నిర్వహిస్తున్నారని ఆత్మకూరు ఆర్‌డిఒ ఎం.కరుణకుమారి తెలిపారు. మర్రిపాడు మండలం పడమటి నాయుడుపల్లి గ్రామంలో బుధవారం స్థానిక తహసిల్దార్ ఆనందరావ్ అధ్యక్షతన రెవెన్యూ సదస్సు జరిగింది. ఈ సదస్సులో పాల్గొన్న ఆర్‌డిఒ మాట్లాడుతూ గ్రామంలో ఉన్న పెండింగ్ రెవెన్యూ సమస్యలను ఈసదస్సు దృష్టికి తెచ్చి పరిష్కరించుకోవాలన్నారు. వ్యక్తిగత సమస్యలతోపాటు గ్రామాలకు సంబంధించిన శాశ్వతమైన పెండింగ్‌లో ఉన్న గ్రామ సమస్యల పరిష్కారానికి కూడా ఈ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలన్నారు. రెవెన్యూ యంత్రాంగాన్ని ప్రజల ముంగిటకు తేవాలనే ఉద్దేశంతో రెవెన్యూ సదస్సును నిర్వహిస్తున్నా మన్నారు. ప్రతి ఒక్కరూ ఈ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు. ఈసందర్భంగా ప్రజల నుంచి 107అర్జీలు వచ్చాయి. ఈకార్యక్రమంలో మండల రెవెన్యూ ఇన్స్‌పెక్టర్ సురేంద్ర, విఆర్‌ఒలు, స్థానిక ప్రజా ప్రతినిధులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు .

## కరెంటు చార్జీల మోతతో అల్లాడుతున్న ప్రజలు



**నెల్లూరు,జూన్6 ప్రభాతవార్త-విద్య** కరెంటు చార్జీలను పెంచేది లేదని ప్రకటించిన జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వ హయాంలో ఇప్పటికి 8 సార్లు చార్జీలను పెంచటం జరిగిందని తాజాగా పెరిగిన విదు ్యత్ టారీఫ్‌లతో వస్తున్న బిల్లులను చూసి ప్రజలు అల్లాడి పోతున్నారని జనసేన పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి గునుకుల కిషోర్ పేర్కొన్నారు. పెంచిన విద్యుత్ చార్జీలను తగ్గించాలని కోరూతూ ఆయన నగరంలోని స్థానిక విద్యుత్ భవన్ ఎదుట ప్లకార్డులు పట్టుకుని ఆందోళణ చేపట్టారు. అనంతరం విద్యుత్‌శాఖ ఎస్సీకి వినతి పత్రం సమరి ్పంచారు. ఈ సందర్భంగా గునుకుల మాట్లాడుతు మాట తప్పటం మడమ తిప్పడం ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డికి పరిపాటిగా మారిందన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను తుంగల్లో తోక్కి విద్యుత్ చార్జీలను భారీగా పెంచి ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆరోపించారు. అసలే నిత్యా వసర ధరలు పెరిగి నానా ఇబ్బందులు పడుతున్న ప్రజలకు ఆదుకోవాల్సిన ప్రభుత్వం నూతన టారీఫ్‌ల పేరుతో వారి బ్రతులకు మరింత భారం చేస్తుందన్నారు. ప్రతి ఏటీ బడ్జెట్ సమయంలో టారీఫ్‌ల పెంపుదల మామూలేనని అధికారులు తెలిపినా, వైకాపా 4 ఏళ్ల పాలలో 4 సార్లు బడ్జెట్ ప్రవేశ పెడితే 8సార్లు విద్యుత్ బిల్లులను ఎందుకు పెంచాల్సి వచ్చిందని ప్రశి ్నంచారు. గతంలో మరిచిపోయిన విద్యుత్ కోతలను వైకాపా మళ్లీ గుర్తుకు చేస్తుందని, తెల్లవారుజామున 4 గంటనుండి అనేక ప్రాంతాల్లో అనధికారికంగా పవర్‌కట్ చేస్తున్నారన్నారు. దీంతో బ్యాటరీలు, ఇన్వట్నర్స్, జరరేటర్స్‌పై ప్రజలు ఆధారపడాల్సివస్తుందన్నారు. ఏప్రిల్‌లో పెంచిన టారీఫ్‌లు చూస్తే హార్ట్‌అటాక్ రాక తప్పదని ఈనెల మెదటి వారం నుండి కమర్షియల్ యూసేజ్‌కు యూనిట్‌కు మరో రూపాయి పెంచటం దారుణమన్నారు. మద్యతరగతి వారికి 1000 రూపాయలు వచ్చే బిల్లు ప్రస్తుతం రెండు వేలు దాడుతుందని ప్రభుత్వ అసమర్ధత తోనే ఇంతటి పరిస్థితి దాపురించిందని ఆవేదన వ్యక్తంచేశారు. తక్షణం పెంచిన చార్జీలను తగ్గించి అనధికార కోతలను అరికట్టక పోతే తమ పార్టీ ఆధ్వర్యంలో వాడ వాడలా ఆందోళణలను చేపతామని హెచ ్చరించారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీజిల్లా ఉపాధ్యక్షులు బద్దిపూడి సుధీర్, కార్యదర్శి ప్రశాంత్‌గౌడ్, హేమచంద్ర యాదవ్, ఖలీల్, నారాయణ, వర్షణ్, బాలాజీ, షారూ, ఖాసీఫ్, కేశవ, తదితరులు పాల్గొన్నారు.

## భారతీయ సంప్రదాయాల్ని చాటిచెప్పేదే నృత్య ప్రదర్శనలు



**కావలి, జూన్ 7 ప్రభాతవార్త** శాస్త్రీయ నృత్య ప్రదర్శనలు భారతీయ సంస్కృతి, సంప్రదాయాల్ని దర్పణాలుగా నిలుస్తాయని కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి తెలిపారు. కావలి పట్టణం తుఫాన్‌నగర్‌లో సంయుక్త నృత్య కళానిలయాన్ని బుధవారం ఎమ్మెల్యే ప్రతాప్‌కుమార్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. సంప్రదాయ నృత్యాలు దేహదారుడ్యానికి, ఆరోగ్యానికి దోహదపడటంతో మన సంస్కృతి, సంప్రదాయాల ఔన్నత్యాన్ని చాటిచెబుతాయన్నారు. కావలి పట్టణంలో నృత్య కళానిలయాలు ఏర్పాటు కావడం ఎంతో ఆనందంగా వుందన్నారు. సంయుక్త సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు గంగపట్నం సురేంద్ర చేస్తున్న నిరంతర సేవా కార్యక్రమాలను ప్రశంసించారు. ఆయన కుమార్తె లిఖిత నృత్య కళానిలయాన్ని ఏర్పాటు చేయడం ఎంతో ఆనందంగా వుందన్నారు. లిఖితకు తన ఆశీస్సులు ఎల్లవేళలా వుంటాయన్నారు. త్వరలోనే సంయుక్త నృత్య కళానిలయానికి అవసరమైన స్థలాన్ని కూడా ఏర్పాటు చేస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఈ నృత్య కళానిలయం శిక్షకురాలు గంగపట్నం లిఖిత, డాక్టర్ బెజవాడ రవికుమార్, మాజీ కౌన్సిలర్లు గంధం ప్రసన్నాంజనేయులు, కనపర్తి రాజశేఖర్, పేరం వెంకటేశ్వర్లు, డాన్స్ మాస్టర్ ముత్తంశెట్టి ఉమామహేశ్వరరావు, తిరివీధి ప్రసాద్, షేక్ ఖాదర్‌బాషా, జి.కళ్యాణి, యం.చంద్రశేఖర్, యం.అజిత్‌బాబు, రాయపాటి దిలీప్‌కుమార్, పి.వి.సాయితేజ, శ్రీ చైతన్య కళాశాల ఎనెఎస్ఎస్ వాలంటీర్లు,19వ వార్డు వాలంటీర్లు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే ప్రతాప్‌కుమార్‌రెడ్డిని ఘనంగా సత్కరించారు.

## ఏరియా వైద్యశాలకు ఎంతో గుర్తింపు తెచ్చిన పేదల వైద్యులు కామంచి సుబ్బారావు

**కావలి, జూన్ 7 ప్రభాతవార్త** కావలి ఏరియా వైద్యశాలకు ఎంతో గుర్తింపు, అవార్డులు తీసుకొచ్చిన సూపరింటెండెంట్ డాక్టర్ కామంచి సుబ్బారావు స్వచ్ఛంద పదవీ విరమణ చేయడం ఎంతో బాధాకరమని కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి తెలిపారు. కావలి పట్టణంలోని గొట్టిపాటి కళ్యాణమండపంలో కావలి ఏరియా వైద్యశాల ఆధ్వర్యంలో సూపరింటెండెంట్ డాక్టర్ కామంచి సుబ్బారావుకు ఘనమైన వీడ్కోలు లభించింది.ఈ సభలో కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి ముఖ్యఅతిధిగా పాల్గొని మాట్లాడారు. మరో ఏడు సంవత్సరాలు సర్వీసు వున్నప్పటికీ సూపరింటెండెంట్ డాక్టర్ సుబ్బారావు స్వచ్ఛంద పదవీ విరమణ చేశారన్నారు. తాను ఈ రోజు ఎంతో బిజీగా వున్నప్పటికీ డాక్టర్ సుబ్బారావు వీడ్కోలు సభలో విధిగా పాల్గొనాలని వచ్చానన్నారు.



24 సంవత్సరాల పాటు వైద్య సేవలందించి పేదల డాక్టర్‌గా పేరు తెచ్చుకున్నానన్నారు. వివాదరహితుడుగా, అవినీతి మచ్చ ఎరుగని డాక్టర్‌గా పేరు వుందన్నారు. నిత్యం నవ్వుతూనే పేదలకు వైద్యం అందించారన్నారు. ఆయన కాలంలో ఈ వైద్యశాలకు ఎన్నో అవార్డులు తీసుకొచ్చారన్నారు. ఇంతమంచి గుండె వ్యాధి నిపుణులు సుబ్బారావు స్వచ్ఛంద పదవీ విరమణ చేయడం బాధాకర మేనన్నారు. ప్రభుత్వ వైద్యులు ఆయనను ఆదర్శంగా తీసుకొని పనిచేయాలన్నారు. ఈ సభలో వైద్య విధాన పరిషత్ డిస్ట్రిక్ట్ కోఆర్డినేటర్ రమేష్‌నాగ్,ఐయంఎ గౌరవాధ్యక్షులు డాక్టర్ బెజవాడ రవికుమార్, ఏరియా వైద్య శాల డాక్టర్లు, సిబ్బంది, ఐయంఎ డాక్టర్లు, వివిధ ప్రాంతాల్లోని డాక్టర్లు, పట్టణంలోని ప్రముఖులు, వివిధ పార్టీల రాజకీయ నేతలు, వివిధ శాఖల అధికారులు, వ్యాపారస్తులు, అభిమానులు పెద్దఎత్తున తరలివచ్చి పోటీలు పడుతూ డాక్టర్ సుబ్బారావు దంపతుల్ని గజమాలలతో, పూలకిరిటీలతో, దుశ్శాలువాలతో, పూల మాలలు, పూలబొకెలతో ముంచెత్తారు.గొట్టిపాటి కళ్యాణమండపం కిక్కిరిసిపోయింది. స్వచ్ఛంద పదవీ విరమణ చేసిన డాక్టర్ కామంచి సుబ్బారావుకు పెద్దఎత్తున ఫెక్సీలు వేసి చర్చకు తావిచ్చారు.

## ఆధునిక వైద్య రంగంలో రక్తం ఆవశ్యకత పెరిగింది

**కావలి, జూన్ 7 ప్రభాతవార్త** ఆధునిక వైద్య రంగంలో రక్తం ఆవశ్యకత బాగా పెరిగిందని వైద్యశాలలలో చికిత్స పొందే పది మందిలో ఒకరికి రక్తం అవసరమవుతోందని కావలి రెడ్‌క్రాస్ రక్తకేంద్రం కన్వీనర్ డాక్టర్ బెజవాడ రవికుమార్ తెలిపారు. టీం సేవియర్స్ ఆధ్వర్యంలో ప్రపంచ రక్తదాతల దినోత్సవాల్ని బుధవారం డాక్టర్ బెజవాడ ప్రారంభించి మాట్లాడారు.



తరచుగా 'రక్తం, ప్లాస్మా దానం చేయడం ద్వారా జీవితాన్ని పంచండి' అనేది ఈ సంవత్సరం ప్రపంచ రక్తదాతల దినం నినాదమని ఆయన తెలిపారు. రక్తదాతల సంఖ్య పెరగాల్సిన అవసరం ఎంతైనా వుందన్నారు. ఈ కార్యక్రమంలో రెడ్‌క్రాస్ చైర్మన్ డాకారపు రవిప్రకాష్ మాట్లాడుతూ రక్తదానం ప్రోత్సహించే స్వచ్ఛంద సంస్థలకు సహకారం అందిస్తామన్నారు. టీం సేవియర్స్ అధ్యక్షులు నల్లిపోగు ప్రణీత్ మాట్లాడుతూ ఈ వారోత్సవాల సందర్భంగా పలు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు.ఈ కార్యక్రమంలో రెడ్‌క్రాస్ జిల్లా వైస్ చైర్మన్ దామిశెట్టి సుధీర్‌నాయుడు, యోగా కేంద్రం కన్వీనర్ కె.హరినారపరెడ్డి, టీం సేవియర్స్ రమణసుందర్, రాజేష్, కీర్తి, కీర్తన, సుతేష్, ప్రేక్ష, హుషల్, నవ్య, కౌసిక్, డాక్టర్ కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.

## అటవీశాఖకు సంబంధించిన జామాయిల్ అగ్నికి ఆహుతి

**గుడ్లూరు,జూన్7,ప్రభాతవార్త** మండలపరిధిలోని చేవూరు 5వ నెంబర్‌జాతీయ రహదారి పక్కనే ఉన్న అటవీశాఖకు సంబంధించిన పది సంవత్సరాలు పైబడిన జామాయిల్ అగ్నికి ఆహుతిగా మారింది.నలభై డిగ్రీలకు పైన ఎండలు కాస్తున్న సమయంలో అటవీశాఖ అధికారులు ఎలాంటి జాగ్రత్తలు పాటించకుండా జామాయిలు తోటలను గాలికి వదిలినట్లు పలువురు ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.రహదారి పక్కన మంటలు రావడంతో వాహనాలకు సుమారు గంటలకు పైగా అంతరాయం కలిగింది.వాహనాలు నిలుపుకొని నిధానంగా ఆ ప్రాంతం దాటి వెళ్ళవలసిన పరిస్థితి



వచ్చిం విపరీతమైన మంటలు చెలరేగాయి.ఫారెస్ట్ అధికారులు ఈ ప్రాంతంలో ఎప్పుడు కూడా కనిపించిన దాఖలాలు లేవని పలువురు తెలుపుతున్నారు. అటవీ శాఖకు సంబంధించిన జామాయిల్ తోటలో అక్కడ ఒక్క సారే కాదని రామాయపట్నం రోడ్‌లో గుడ్లూరు తెట్టు మధ్యలో అడవిశాఖ జామాయిల్ ఎక్కడా కూడా భద్రత లేకపోయిందని వాహన శోధకులు తెలుపుతున్నారు.ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి మిగతా జామాయిల్ జాగ్రత్త చేసి ప్రభుత్వానికి ఇబ్బంది లేకుండా చేయాలని ప్రజలు కోరుతున్నారు.

## విద్యా వ్యవస్థను చిన్నాభిన్నం చేస్తున్న జి.ఓ.ఎం.ఎస్.నెం 117ను రద్దు చేయాలి

**నెల్లూరు కార్పొరేషన్,జూన్7,ప్రభాతవార్త** ఉపాధ్యాయ,ఉద్యోగ సమస్యలపై రాష్ట్ర ఎఫ్.ఎ.పి.టి.ఓ పిలుపు మేరకు 6దశల పోరాటంలో భాగంగా నెల్లూరు జిల్లాశాఖ ఆధ్వర్యంలో బుధవారం ఈ రోజు జిల్లా కలెక్టర్ అందుబాటులో లేనందున జిల్లా రెవెన్యూ అధికారికి సమస్యలపై మెమోరాండంను రాష్ట్ర నాయకులు యన్.వి రమణయ్య సమక్షంలో ఇచ్చారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయ బదిలీలలో సమస్యలను ప్రిన్సిపాల్ సెక్రటరీ వైఖరికి నిరసన ఆర్థిక పరమైన సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్లాలని కోరామన్నారు.విద్యా వ్యవస్థను చిన్నాభిన్నం చేస్తున్న జివో నెం.117 రద్దు చేయాలని డిమాండ్ చేశారు.చైర్మన్ సురేంద్రరెడ్డి మాట్లాడుతూ ప్రస్తుతం జరుగుతున్న బదిలీల్లో



బ్లాక్‌లు తీసివేస్తామని మా ఆర్గనేషన్‌కు హామీ ఇచ్చారని,కానీ చాలా వేకెన్సీలను బ్లాక్ చేసి ఉపాధ్యాయులను ఆందోళనకు గురి చేస్తున్నారని తెలియజేస్తూ బ్లాక్ చేసిన ఖాళీలను ఓపెన్ చేయాలని కోరామని తెలిపారు.సెక్రటరీ జనరల్ చిట్టేటి రమేష్ మాట్లాడుతూ సీపీఎస్ రద్దు మా లక్ష్యమని జిపిఎస్ ప్రతిపాదనలను ఏమాత్రం అంగీకరించే ప్రసక్తే లేదని హెచ్చరించారు.ప్రభుత్వం ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని,వెంటనే 12వ పీఆర్సీని ప్రకటించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో నాయకులు డిప్యూటీ సెక్రటరీ జనరల్స్ వి.వి శేషులు,ఏడుకొండలు,సి.హెచ్.హజరత్,పెంచలయ్య,చలపతిశర్మ,వేణుగోపాల్,ఆది నారాయణ,ఉదయభాస్కర్,గుప్త,అచ్చయ్య,సుబ్బారావు,ఎరుకలయ్య తదితరులు పాల్గొన్నారు.

## విగ్రహా ప్రతిష్టా కార్యక్రమంలో వైస్ చైర్‌పర్సన్ దంపతులు

**బుచ్చి జూన్ 7ప్రభాతవార్త** బుచ్చినగర పాలక పంచాయితీ పరిధిలోని వవ్వేరు గ్రామంలో టిటిడి సహ కారంతో నిర్మించిన రామాలయాన్ని బుచ్చిరెడ్డిపాళెం నగరపాలక చైర్‌పర్సన్ కోటంరెడ్డి లలితారెడ్డి, కోటంరెడ్డి శ్రీకాంత్‌రెడ్డి దర్శించుకున్నారు. విగ్రహాప్రతిష్టా కార్యాక్రమంలో వారు పాల్గోన్నారు.ఈకార్యక్రమంలో సత్యానం ఆశ్రమ పిఠాదిపతి హరితీర్దస్వామి పాల్గోన్నారు.పూజా కార్యక్రమాల అనంతరం వైస్ చైర్ పర్సన్ దంపతులకు తీర్ద ప్రసాదాలు అందజేశారు.